batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

13 అక్టోబర్ 2026
మంగళవారం

## లంచం తీసుకుంటూ చిక్కిన తహసిల్దార్ సర్వేయర్

### జాయింట్ సర్వే చేసి నివేదిక ఇవ్వడానికి లంచం తీసుకుంటూ పట్టివేత


2 లో

రంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ శాఖలో అవినీతి అనకొండలు, అవినీతి నిరోధక శాఖకు చిక్కినవి. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ సర్వేయర్ బతుక శ్రీనివాస్ ద్వారా తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి 20 లక్షల రూపాయలు లంచం తీసుకుంటూగా ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఈ దాడులు జరిగాయి.

– రంగారెడ్డి, బతుకమ్మ




# ఢిల్లీలో హైటెన్షన్.. సుప్రీంకోర్టుకు ఇండియా కూటమి మార్చ్!

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా, 'ఓట్ల చోరీ' అంశంపై ఇవాళ(సోమవారం) సెంట్రల్ ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో వేలాది మంది ప్రజలు, నేతలు కన్నాట్ ప్లేస్ నుంచి మండి హౌస్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. 'చలో ఢిల్లీ - మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరుతో చేపట్టిన ఈ మార్చ్ కారణంగా దేశ రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేశారు.కన్నాట్ ప్లేస్-బరాఖంబా రోడ్ జంక్షన్ వద్ద ప్రతిపక్ష నేతలు పెద్ద ఎత్తున గుమిగూడి సుప్రీంకోర్టుకు బయలుదేరారు. ఈ నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. ఎన్నికల సంఘం చీఫ్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలంటూ ప్రతిపక్ష పార్టీల నేతలు గట్టిగా డిమాండ్ చేశారు.ఈ ఎన్నికల సంఘం తీరును తీవ్రంగా తప్పుబడుతూ విపక్షాలు తమ ఆందోళనను మరింత ఉధృతం చేశాయి. ఇప్పటికే చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా తో సంప్రదింపులు జరిపారు. అనంతరం ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై తాము సిద్ధం చేసిన పిటిషన్‌ను సోమవారమే సుప్రీంకోర్టులో దాఖలు చేసినట్లు వారి తరఫు న్యాయ బృందం వెల్లడించింది. రాబోయే రోజుల్లో ఈ అంశంపై రాజకీయంగా ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ

### ముప్కాల్ మండల కేంద్రంలో

## భూ కబ్జా..!

### దళితుడి భూమి కబ్జాకు బిజెపి నేత యత్నాలు

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

పీల్డ్‌లో వివరాలను సేకరించిన ఎస్ఐ

2 లో



బాల్కొండ నియోజకవర్గంలో కొత్తగా ముప్కాల్ మండల కేంద్రంగా ఎర్పడిన తరువాత అక్కడ భూములకు రెక్కలు వచ్చాయి. ఒకనాడు వ్యవసాయానికి , వ్యవసాయేతర పనులకు ఉపయోగించిన భూములకు ఇప్పుడు అక్కడ రియల్ భూమ్ వచ్చింది. దానితో ముప్కాల్ మండల కేంద్రంలో అసైండ్, నీటి పారుదల శాఖ భూములపై ఆక్రమార్కుల కన్ను పడ్డాయి.

– బాల్కొండ, బతుకమ్మ

## బతుకమ్మ సంబురాలు

- మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ పేర్చి, ఆడిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత
- రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం సీట్లిస్తానని వెల్లడి


2 లో

తెలంగాణ అస్తిత్వ పతాక బతుకమ్మ వేడుకలు బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ పేర్చారు. బతుకమ్మ పాటలు పాడుతూ అందరితో పాటలు పాడిస్తూ బతుకమ్మలు పేర్చారు. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టత, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఈ పండుగ ద్వారా మహిళలను ఒక్కతాటిపైకి తీసుకురావడానికి ఎంతలా కృషి చేశామో వివరించారు. అనంతరం గౌరమ్మకు పూజలు చేసి మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ వేడుకలతో తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.

– హైదరాబాద్, బతుకమ్మ

### పేకాట స్థావరాలపై

## పోలీసుల దాడులు..

### 16 మంది పట్టివేత.. ఇద్దరు పరారీ

రూ.21,800 నగదు, 15 సెల్‌ఫోన్లు స్వాధీనం



2 లో

మండలంలోని హసకొత్తూర్ గ్రామ శివారులో పేకాట స్థావరాలపై కమ్మర్‌పల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. రాత్రి సమయంలో పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ దాడులు చేపట్టారు.ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 16 మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు అక్కడి నుంచి పరారయ్యారు.

– కమ్మర్‌పల్లి,బతుకమ్మ

# ముప్కాల్ మండల కేంద్రంలో భూ కబ్జా

వాటికి కోత్తగా పత్రాలను తయారు చేసి , ఇంటి నెంబర్ లతో రిజిస్ట్రేషన్ లు జరుగుతున్న విషయం తెలిసిందే . తాజాగా ముప్కాల్ గ్రామంలో దళిత రైతు కు సంబంధించిన భూమిని బిజెపి నాయకుడు భూకబ్జా యత్నం చేయడం కలకలం రేపుతోంది.ముప్కాల్ మండలం, నిజామాబాద్ జిల్లాకు చెందిన దళిత (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన గంగారాం గద్దల అనే రైతుకు ముప్కాల్ గ్రామంలోని సర్వే నంబర్ 389 లో రిజిస్ట్రేషన్ (అశీ: 6060/2017) లో చట్టబద్ధమైన రిజిస్టర్డ్ భూమి ఉంది. అయితే ఈనెల 11 న స్థానిక బిజెపి నాయకుడు ఎలాంటి హక్కులు లేకుండా గంగారాం భూమిలోకి అక్రమంగా చొరబడి, సరిహద్దు రాళ్ళు (కడ్డీలు) పాతడం ద్వారా భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించాడు. బాధితుడు గంగారాం ఈ అక్రమ కబ్జాను శాంతియుతంగా ప్రశ్నించినందుకు, బిజేపి నేత తనకున్న రాజకీయ అధికార బలంతో తీవ్రంగా రెచ్చిపోయాడు. సమాజంలో బలహీన వర్గాల వారిని అణచివేయాలనే ఉద్దేశంతో, ప్రజలందరూ చూస్తుండగానే బహిరంగంగా తీవ్రమైన, అసభ్యకరమైన కులదూషణలకు పాల్పడి,తీవ్రంగా బెదిరించి, భూకబ్జా (లాండ్ కబ్జా) చేసి తీరుతానని హెచ్చరించినట్లు బాధితుడు తెలిపారు.ఈ ఘటనపై బాధితుడు సోమవారం ముప్కాల్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా రాతపూర్వక ఫిర్యాదు చేశాడు. నిందితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం నిబంధనల ప్రకారం వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఈ ఫిర్యాదు కాపీలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్, జాతీయ/రాష్ట్ర ఎస్సీ కమీషన్లకు సైతం పిర్యాదు చేశారు. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి దళితుల భూములను లాక్కోవాలని చూస్తున్న బిజేపి నేత నిజస్వరూపాన్ని బయటపెట్టడానికి, బాధితుడి కుటుంబం , దళిత సంఘాల నాయకులు పోలిస్ స్టేషన్ కు తరలివచ్చారు. ఈ విషయంపై స్పంధించిన ముప్కాల్ ఎస్ఐ కిరణ్ ఘటన స్థలంలో పరిశీలించారు. రికార్డులను పరిశీలించి కబ్జా వాస్తవమైతే కేసు నమోదు చేస్తామని తెలిపారు,

# జాకోరా గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి



వర్ని, బతుకమ్మ : వర్ని మండలం జాకోరా గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ రామదూత దేవి మండలి ఆధ్వ ర్యంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన అమ్మవారిని పోచారం శ్రీనివాసరెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ



గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబురాలు

### రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు



మహిళలు, బహుజనుల కోసం పాటు పడుతున్న తనను ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రజలకు కవిత విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ సంబురాల సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళా నాయకత్వాన్ని పెంపొందించడానికి తాను కృషి చేస్తున్నానని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలు ఎలా ఉన్నా.. రిజర్వేషన్లు అమలు చేసినా, చేయకున్నా తమ పార్టీ రిజర్వేషన్లతో సంబంధం లేకుండా 50 శాతం సీట్లను మహిళలకు ఇస్తుందని ప్రకటించారు. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత పార్టీ ఆఫీస్ లో బతుకమ్మ సంబురాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో ఎవరికీ లేని అత్యంత విశిష్టమైన బతుకమ్మ పండుగ మన తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచానికి చాటేలా ఈ పండుగను జరుపుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ పాటలు నేర్చుకొని భవిష్యత్ తరాలకు అందజేయాలని సూచించారు. బతుకమ్మ పండుగ అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. ఆరోజు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందని గుర్తు చేశారు. గౌరమ్మ తల్లి ఆశీర్వాదంతో తెలంగాణ ఆడబిడ్డలందరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్ జిల్లాలో పోలీస్ స్టేషన్‌లోనే నిందితుడి ఆత్మహత్యాయత్నం

కరీంనగర్, బతుకమ్మ : ఓ చోరి కేసులో అరెస్టు అయిన నిందితుడు పోలీసులకు భయపడి పోలీస్ స్టేషన్ మొదటి అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. కరీంనగర్ జిల్లాలోని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ లో కరెంటు వైర్ల చోరీ కేసులో విచారణకు హాజరైన నిందితుడు మొదటి అంతస్తు నుంచి దూకాడు. విచారణలో పోలీసులకు భయపడి దూకినట్లు నిందితుడు అజయ్ తెలిపారు. అయితే గత రోజులుగా పోలీసులు వేధిస్తున్నారంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. నేరం ఒప్పుకున్నా టార్చర్ చేస్తున్నారంటూ పోలీస్ స్టేషన్ వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన వ్యక్తం చేశారు. విచారణలో వివరాలు సేకరిస్తుండగా అజయ్ మొదటి అంతస్తు నుంచి దూకాడని ఏసీపీ వివరణ ఇచ్చారు. వారం రోజుల క్రితమే అవినీతి ఆరోపణలపై ఎల్ఎండీ సీఐ, ఎస్ఐ, కానిస్టేబుల్ సస్పెన్షన్ అయ్యారు.

# బంగారు నగల కోసం వృద్ధురాలి హత్య

### భర్తతో కలిసి ఘాతుకానికి పాల్పడిన పనిమినిషి

### కామారెడ్డి మర్డర్ కేసును చేదించిన పోలీసులు




కామారెడ్డి, బతుకమ్మ: కామారెడ్డి పట్టణంలో సెప్టెంబర్ 29న జరిగిన వృద్ధురాలి హత్య కేసును చేదించినట్టు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... ఇంట్లో పనిచేసే పనిమనిషి తన భర్తతో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడిందని, వృద్ధురాలి ఓంటి మీద ఉన్న బంగారు నగల కోసమే ఈ హత్య చేశారని తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ముష్రిబ్ బాగ్ చెందిన వృద్ధురాలైన అనసూయ (66) భర్తతో కలిసి నివసిస్తుంది. వారి ఇంటిలో బతుకమ్మ కుంట కు చెందిన బోసు రజిత పనిమనిషి గా పనిచేస్తుంది. అనసూయ ఒంటి మీద ఉన్న బంగారు నగలను దొంగిలించాలి అని పక్కా పథకం ప్రకారం అనసూయ భర్త గుడికి వెళ్లిన సమయంలో హత్య చేశారని తెలిపారు. పక్కా ప్లాన్ ప్రకారం భర్త నర్సింగ్ ను రప్పించిన రజీత కరెంట్ లేని సమయంలో అనసూయను తువ్వాలుతో గొంతుకి ఉరి బిగించి హత్య చేశారు. ఆమె ఒంటి మీద ఉన్న 8 తులాల బంగారు నగలు తీసుకుని పరారీ అయ్యారు. గుడి నుంచి తిరిగి వచ్చిన అనసూయ భర్త ఇంట్లో విగత జీవిగా భార్య అనసూయ పడి ఉండటాన్ని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి కామారెడ్డి డిఎస్పీ మధు సూదన్, పట్టణ సిఐ నరహరి ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసిన సంఘటన స్థలంలో దొరికిన ఆధారాలు, సాంకేతిక సమాచారం విచారణ చేపట్టారు. సోమవారం గంజ్ పాఠశాల ప్రాంతంలో రజితను అదుపులోకి తీసుకుని విచారించడంతో అనసూయ ను నగల కోసం భర్తతో కలిసి హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. 2023 లోను బోసు నర్సింగ్, రజీతలు ఈదే తరహాలో దోపిడికి పాల్పడ్డారని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. విచారణ అనాటి కేసు కూడా ఒప్పుకున్నారని, అనసూయ హత్య కేసును చేదించిన 8 తులాల బంగారం రికవరి చేసి, ఇద్దరిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు చేధనలో తీవ్రంగా శ్రమించి న పట్టణ సీఐ నరహరి, ఎస్సై రంగారావు, కానిస్టేబుల్ రామా స్వామీ, రాజు నాయక్, సంపత్ లను ఎస్పీ అభినందించారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు..

పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.21,800 నగదు, 15 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి, పట్టుబడిన వారిపై చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించినట్లు సమాచారం.

## లంచం తీసుకుంటూ చిక్కిన తహసిల్దార్ సర్వేయర్



మండలంలోని ఒక భూమి విషయంలో జాయింట్ సర్వే చేసి నివేదిక ఇవ్వాలని బాధితుడు రెవెన్యూ అధికారుల ను కోరగా ముందు 30 లక్షల లంచం డిమాండ్ చేశారు. దానితో బాధితుడు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచనల మేరకు 20 లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ గా అవినీతి నిరోధక శాఖ అధికారులు సర్వే యార్,తహసీలార్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇద్దరినీ అరెస్టు చేసి కోర్టులో లో హాజరు పరిచారు.

## ఐదు కోట్ల లంచం తీసుకున్న సిఐను అరెస్టు చేసిన సిబిసిఐడి పోలీసులు



వెబ్ డెస్క్, బతుకమ్మ : లక్ష, రెండు లక్షలు, కోటి రూపాయలు కాదు.. ఏకంగా ఐదు కోట్ల రూపాయలు లంచం తీసుకున్న ఓ సర్కిల్ ఇన్స్ పెక్టర్ ను సిబిసిఐడి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. సుకుమార్ అనే డిస్ట్రిక్ట్ క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఈ భారీ లంచం తీసుకున్నట్టు ఆధారాలు ఉండటంతో జైలుకు పంపారు. ఒక మందుల తయారీ సంస్థ భాగస్తుల మధ్య విభేదాలు రావడంతో దాని పరిష్కారం కోసం అంటూ ఐదు కోట్ల రూపాయలు లంచం తీసుకున్నాడు. ఈ సంఘటన తంజావూర్ లో జరిగింది. అందులో ఓ వాటా దారుడు సిఐ పై ఫిర్యాదు చేయడంతో సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి మూడు కోట్ల 25?లక్షల రూపాయలు తాను నగదుగా ఇచ్చానని, మిగిలిన ఒక కోటి 75?లక్షలు నగదుగా ఇచ్చానని చెప్పాడు. సుకుమార్ ఇంటిపై దాడి చేసిన సిబిసిఐడి అధికారులకు లంచం తీసుకున్నట్టు ఆధారాలు లభించడంతో ఆయనను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

## జ్ఞానేశ్ కుమార్‌చే రాజీనామా చేయించాలి ... (లేదా)

# మోడీ రాజీనామా చేయాల్సి వస్తుంది

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మోడి దిష్టి బొమ్మ దహనం

ఆర్మూర్, బతుకమ్మ:ఓట్ల దొంగ సిఇసి జ్ఞానేశ్ కుమార్ చేత రాజీనామా చేయించాలి.. లేదా మోడీ రాజీనామా చేయాల్సి వస్తుందని సిపిఐ ఎంఎల్. మాస్ లైన్(ప్రజా పంథా) ఉమ్మడి జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్ హెచ్చరించారు. జ్ఞానేశ్ కుమార్ తో కలిసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న దేశ ప్రధాని మోడీ దిష్టిబొమ్మను సిపిఐ ఎంఎల్. మాస్ లైన్.(ప్రజాపంథా) ఆధ్వర్యంలో ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో దగ్ధం సోమవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి. బి దేవారం మాట్లాడుతూ మోడీ మూడోసారి అధికారంలోకి చావు తప్పి కన్ను లో ట్ల పోయినట్లుగా ప్రాంతీయ పార్టీల మద్దతు తో కేంద్రంలో మోడీ అధికారాన్ని నిలుపుకున్నాడు అని ఎద్దేవా చేశారు. దొంగనట్లతో అధికారం చేజిక్కించుకుని మోడీ దానికి తోడ్పడుతున్న ఎన్నికల కమిషనర్ లు తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ (ఓట్లు దొంగ) చట్టాన్ని సవరింపజేసుకొని వివిధ రాష్ట్రాలో జరిగిన ఎన్నికల్లో దొంగ ఓట్లతో అధికారాన్ని ఏర్పాటు చేశారు అన్నారు.దీనికి ఉదాహరణ.. పశ్చిమ బెంగాల్ లో ఒక ఎన్నికల బూత్ లో 750 ఓట్లు ఉంటే లెక్కింపులో మాత్రం 1150 కి పైగా లెక్కించి ప్రత్యర్థుల ఓటమికి కారణమైందని ఈరోజు రుజువులతో సహా రుజువు అవుతుంది అని అన్నారు. ఎన్నికల కమిషన్ చట్టబద్ధంగా నిర్ణయం తీసుకోవాల్సింది పోయి మెజారిటీ లేదా ఏకగ్రీవం నిర్ణయాలు చేయాలి కానీ తాను ఏకచక్రాధిపతిగా నిర్ణయాలు చేయడం సరైనది కాదని కమిషన్ సభ్యులు ఇద్దరు 14 సార్లు అభ్యంతరాన్ని తెలియజేసిన పట్టించుకున్న పాపన పోలేదు ఈరోజు ప్రపంచవ్యాప్తంగా చర్చకు కొనసాగుతున్న మోడీ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుంది అన్నారు. యువతను, విద్యార్థులు, నిరసనకారులను,అడ్వకే ట్లు, మేధావులను, రైతులు, ఎక్కడికక్కడ రైల్వే స్టేషన్ లో బస్ స్టేషన్ లో రోడ్ల పైన వేలాది మందిని అరెస్టు చేసి తమ నియంత చర్యలు బహిర్గతం చేసుకున్నారని ఎద్దేవా చేశారు... జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని, యువకుల పైన సి జేపీ



పార్టీ నాయకులు పైన, మహిళా విద్యార్థి పైన జరిగిన దాడులపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆర్మూర్ సమీక్ష మండల కమిటీ కార్యదర్శి కిషన్, జిల్లా కమిటీ నాయకులు వి.ముత్తన్న. పి డి ఎస్ యు. నాయకులు నిఖిల్, టి యు సి ఐ. నాయకులు జి అరవింద్, నజీర్ ,పి ఓ డబ్ల్యూ నాయకురాలు పద్మ, నాయకులు రమేష్. రాజు రవి.. తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ జడ్పీ ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలి

. . . ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన డిటిఎఫ్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ:డిచ్ పల్లి మండలం కమలాపూర్ ఉన్నత పాఠశాల లో గత నెలలో వారం రోజులు విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పెట్టించని విషయశీతో పాటు చంద్రశేఖర్ అనే ఉపాధ్యాయున్ని అనవసరంగా మెమో ఇచ్చి వేతనం కట్ చేస్తానని వేధింపులకు పాల్పడుతున్న ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ జిల్లా కమిటి కోరింది. సోమవారం ప్రజావాణిలో డిటిఎఫ్ జిల్లా కమిటి మరోసారి పిర్యాదు చేసింది. ఈ విషయమై ఈనెల రెండవ తేదీన అసిస్టెంట్ కలెక్టర్ కమలాపూర్ పాఠశాలలో విచారణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. విచారణ నిర్వహించి 10 రోజులు గడిచిన కూడా ఎటువంటి చర్యలు జరగకపోవడంతో అసిస్టెంట్ కలెక్టర్ సురేష్ తో జిల్లా కమిటీ చర్చించడం జరిగింది. తగు క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు అసిస్టెంట్ కలెక్టర్ తెలిపినారు. అసిస్టెంట్ కలెక్టర్ ను కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు పి.దాసు,పి.శంతన్, జిల్లా నాయకులు యం. బాలయ్య, కె. ఒమాజీ, రాసరి పెంటన్న, రాందాసు, షేక్ మదర్శ్రీ లు ఉన్నారు.

# జీహెచ్‌లో 750 బెడ్ లకు బడ్జెట్ పెంచి కార్మికులపై పనిభారం తగ్గించాలి

### జిజిహెచ్ ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: ప్రభుత్వం, వైద్యశాఖ నిర్ణయించిన ప్రకారం వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 750 పడకలకు బడ్జెట్ ను పెంచి, సిబ్బంది పై పని భారం తగ్గించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓ మయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ లు డిమాండ్ చేశారు. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ప్రతిరోజు అవుట్ పేషెంట్ 2500, ఐ పి 200 పైగా పెరగడం, ఎం సి హెచ్ బిల్డింగ్ లో పని వల్ల సిబ్బందిపై కార్మికులపై పని ఒత్తిడి పెరిగి, అనారోగ్యానికి గురి కావడం పట్ల జిజిహెచ్ ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయుసి) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి సూపరింటెంట్ డాక్టర్.రాములు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓ మయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ మాట్లాడుతూ ...కార్మికుల వేతనాల టెండర్ కాలపరిమితి ముగిసి సంవత్సరం పూర్తి అయినందున ప్రభుత్వం హామీ ఇచ్చిన కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ-పండగ-ఆర్జిత సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి డి.భాగ్యలక్ష్మి, నాయకులు స్వరూప,



భారతి,కవిత,సాయి, సునీత, సఫియా శానిటేషన్, పేషంట్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఢిల్లీలో నిరసనలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, మల్లిఖార్జున్




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆయన పదవికి రాజీనామా చేయాలని ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో నిజామాబాద్ డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున్ లు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు సోమవారం ఢిల్లిలో నిర్వహించిన ధర్నా, నిరసన కార్యక్రమంలో నిజామాబాద్ డీసీసీ అధ్యక్షులు కాట్పల్లి నగేష్ రెడ్డి,కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్,బిర్ల ఐలయ్య, మందుల సామెల్, ఇందిరా శోభన్, వివిధ జిల్లాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ లో ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలి

### ప్రజావాణిలో కలెక్టర్ ఏఐకేఎంఐ నాయకుల వినతి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : రబీ సీజన్ లో ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎంఐ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతటా ఎల్.ని.నో ప్రభావం వల్ల రైతులు వేసుకున్న పంటలు కొన్ని ప్రాంతాలలో ఎండి పోయినవని, మన జిల్లాలో అంత తీవ్రంగా లేకపోయినా చేతికి వస్తున్న పంటను కాపాడేందుకు నీళ్లందకా కరెంటు కోతల వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పగటిపూటనే 12 గంటల కరెంటును సప్లయ్ చేయాలని, అవసరమైతే గుత్ప, ఆలీసాగర్, లిఫ్టుల ద్వారా నీటిన విడుదల చేయాలని, రైతులకు ముందుగా అధికారులు చెప్పిన విధంగా రబి లో ఆరుతడు పంటలకు వెళ్లాలని



అన్నారని ఇప్పుడేమో ప్రభుత్వం వద్దంటుంది అని అన్నారు. కనీసం బోర్ల వద్ద, చెరువుల వద్ద, కొద్దిమేర కైనా ఆరుతడి పంటలకు అనుమతిని ఇవ్వాలని, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, నువ్వులు, పెసర, మినుములు, తదితర పంటలకు విత్తనాలు, ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా మిగిలిన రైతులకు 80 శాతం సబ్సిడీతో అందించాలని కోరారు. చెరుకు పంట కూడా ఆరుతడి పంట అయినందున ఎన్సీఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి రైతులకు చెరుకు పంట వైపు మళ్ళించాలన్నారు. యంత్ర లక్ష్మీలో 80% సబ్సిడీలు యంత్రాలను రైతులకు అందించి వారిని సాగు వైపు ప్రోత్సహించాలని, పాత రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు, అందించాలన్నారు. పశు గ్రాసము కొరతను నివారించేందుకుగాను గడ్డి విత్తనాలను 80% సబ్సిడీతో రైతుకు అందించి పాడి పశువులను కాపాడాలని పశువులను, గొర్రె మేకలను కాపాడాలన్నారు. మధ్యలో ఆగిపోయిన మంచి 21వ ప్యాకేజీ పనులను తగిన నిధులు కేటాయించి సత్వరమే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని, ఈ ప్యాకేజీ కింద నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని 7 మండలాలు 77 గ్రామాలలో తాండలకు కలిపి 84 వేల ఎకరాలకు పంట సాగుకు నీరు అందించవచ్చన్నారు.ఇప్పటికైనా ఎండిన పంటలు ఉంటే ఆ రైతు పంటను పరిశీలించి నష్టపరిహారం ఎకరానికి 35 వేల రూపాయలు అందించాలని, ఇప్పటికే రైతు చేతికి వచ్చిన ధాన్యం వడ్లను నిలువ చేసుకొనేందుకుగాను గోదాములను కేటాయించి అట్టి దాన్యంపై 80% రుణం అందించాలని మా అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, కె. గోపాల్, అగ్గు చిన్నయ్య, రాపాని గంగాధర్, బి.సాయిలు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 89 ఫిర్యాదులు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు రాజా గౌడ్, వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జర్నలిస్టులపై పోలీసుల దౌర్జన్యంపై టీడబ్ల్యూజేఎఫ్ ఖండన

వెబ్ డెస్క్, బతుకమ్మ : న్యూఢిల్లీలో విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు చేసేందుకు తెగబడిన పోలీసుల వైఖరిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యలు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఓటర్ల జాబితాలోని అక్రమాలపై ప్రశ్నిస్తూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దకు చేరుకుంటున్న ఉపాధ్యాయులు, రచయితలు, కార్మిక సంఘాల నాయకులు, వివిధ ప్రతిపక్ష పార్టీల ఆందోళన సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు వెళ్లిన, వెళుతున్న జర్నలిస్టులపై ఆంక్షలు పెట్టి నిర్బంధించే ప్రయత్నం చేసిన పోలీసుల వైఖరి గర్హనీయమన్నారు. మీడియా అని చెబుతున్నప్పటికీ వినకుండా పలువురు జర్నలిస్టులను అనేక చోట్ల న్యూఢిల్లీలో పోలీసులు నిర్బంధించటమే కాక దురుసుగా వ్యవహరించారన్నారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ వైఖరి సరికాదన్నారు.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధ బాధిత కుటుంబానికి

# ఆర్థిక సాయం

### మంత్రి లక్ష్మణ్ కుమార్ వినతితో

### సిఎం రేవంత్ రెడ్డి తక్షణ స్పందన

### ఆరు లక్షల సిఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు ఆదేశం

జగిత్యాల, బతుకమ్మ : రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన జగిత్యాల జిల్లా హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మానవతా దృక్ప థంతో స్పందించారు. ఉపాధి కోసం నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లిన సుదర్శన్ గౌడ్ అక్కడ జరిగిన యుద్ధంలో క్షిపణులు, డ్రోన్ దాడుల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపం తెలిపారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. సుదర్శన్ గౌడ్ భార్య విజ్ఞప్తి మేరకు ఈ ఘటనను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి బాధిత కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఈ ఆర్థిక సహాయం అందించేందుకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సుదర్శన్ గౌడ్ భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.03, 6th Floor, Dr. B.R. Ambedkar Telangana Secretariat, Hyderabad. Ph.No. 040-24422888 040-23454646

CHIEF MINISTER'S OFFICE

Dated 12.10.2026

NOTE

Please find enclosed herewith a letter dated 09.10.2026 received from Sri Adluri Lakshman Kumar, Hon'ble Minister for SCD, together with its enclosures. Therein, he has stated that Smt Vailala Bhargavi, W/o Late Sri Avilala Sudharshan, submitted a representation during Praja Vani on 09.10.2026, requesting financial assistance of Rs. 6 Lakhs for the repatriation of mortal remains of her husband, who lost his life on 01.09.2026 in the ongoing Russia-Ukraine War, so that his final rites can be performed with dignity and in accordance with their traditions.

1. In view of the family's poor financial position, the Hon'ble Minister, SCD has requested to consider the matter on humanitarian grounds and accord sanction for Rs. 6 Lakhs under the CM Relief Fund as a special case to Smt Vailala Bhargavi, W/o Late Sri Avilala Sudarshan.
2. The Hon'ble Chief Minister has directed to sanction ex-gratia assistance of Rs. 6.00 Lakhs (Rupees Six Lakhs only) to Smt Vailala Bhargavi, W/o Late Sri Avilala Sudarshan from the Chief Minister's Relief Fund for the repatriation of mortal remains of her husband.
3. It is requested to take necessary action accordingly and, after issuance of orders, circulate the file to the Hon'ble Chief Minister for approval.

O.S.D. TO CHIEF MINISTER

To
The Secretary to Government,
Revenue (CMRF) Department,
Secretariat (w.e.)

### వైభవంగా దుర్గామాత

# నవరాత్రుల ఉత్సవాలు



సదాశివనగర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో హిందు విరాట్ యూత్ ఆధ్వర్యంలో 20వ వార్షికోత్సవం సందర్భంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి విగ్రహ ప్రతిష్టతో గ్రామంలో సందడి నెలకొంది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా డప్పు వాయి ద్యాలతో దుర్గ దేవిని అందంగా అలంకరించి వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మ వారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన నైవేద్యాలు సమ ర్పిస్తారు. ప్రతిరోజు అమ్మవారికొక్క రూపంలో భక్తులకు దర్శని మిచ్చు న్నారు. 11 రోజుల పాటు మండపం వద్ద నిత్యం అన్నదాన కార్యక్రమం భజన కార్యక్రమం నిర్వహించినట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో హిందు విరాట్ యూత్ అధ్యక్షులు గైని రాజేందర్, ఉపాధ్యక్షులు సుంకరి నవీన్, గైని శేఖర్, క్యాషియర్ సుంకరి వేణుగోపాల్, డీజే నిర్వాకుడు గైని రిశ్వంత్ (బన్నీ), ప్రధాన కార్యదర్శి గైని శ్రీకాంత్, దుర్గామాత మాలధారణ స్వాములు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీశష్ రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు హకీమ్...



రుద్రూర్ (పోతంగల్), బతుకమ్మ : పోతంగల్ మండల బీఆర్ఎస్ నాయకుడు ఎంఏ హకీమ్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీకి సంబంధించిన విషయాలతో పాటు పలు అంశాలపై చర్చించినట్లు వివరించారు. పార్టీ నాయకుడిగా ఆయనను కలవడం ఆనందంగా ఉందని హకీమ్ పేర్కొన్నారు. ఆయన వెంట కోటగిరి నాయకుడు సమీర్ ఉన్నారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సర్ ను వెంటనే రద్దు చేయాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలనీ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాసిస్టు నరేంద్ర మోడీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ద్వారా దేశంలో 13 కోట్ల మంది ఓటు హక్కును కోల్పోయారనీ, తెలంగాణ రాష్ట్రంలో 70 లక్షల మందికి వివిధ కారణాలతో తమ ఓటు హక్కును నిరూపించుకోవడం కోసం నోటీసులు ఇచ్చారన్నారు. ఎస్ఐఆర్ ను చేయడంలో అనేక అక్రమాలు జరిగాయని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పూర్తిగా బిజెపి పార్టీకి అనుకూలంగా మారి అనేక ఉల్లంఘనలకు, అక్రమాలకు పాల్పడ్డారని ఇటీవలే ఇండియన్ ఎక్స్ ప్రెస్ సీనియర్ జర్నలిస్ట్ రితిక చోప్రా ఆధారాలతో సహా బయట పెట్టిందన్నారు. కోట్లాది ఓట్లను తొలగించడానికి చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ గత పది నెలలు 14 సార్లు తీసుకున్న నిర్ణయాలను తన తోటి ఎలక్షన్ కమీషనర్ లు సుక్ బీర్ సింగ్ సందు, వివేక్ జోషి లు వ్యతిరేకించిన కూడా పెడచెవిన పెట్టి ఏకపక్షంగా తొలగించారన్నారు.. ఎస్ఐఆర్ ప్రక్రియ అంత బిజెపి కి అనుకూలంగా మార్చారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి రాజ్యాంగబద్ధ సంస్థలను వారి వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుందనీ, అందులో భాగంగానే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎంపిక ప్రక్రియను కూడా మార్చిందని ఆరోపించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ను ఇదివరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రధానమంత్రి, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఎంపిక చేసేదని, నేడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిను ఎంపిక ప్రక్రియ నుండి తీసేసి ఆయన స్థానంలో కేంద్ర మంత్రిని ఎంపిక చేసే స్థానంలో పెట్టిందన్నారు. అలా మార్పు చేసిన తర్వాత మొదటిసారి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గా ఎన్నికైన జ్ఞానేష్ కుమార్ పూర్తిగా బిజెపి ఏజెంట్ గా మారి ఈ దేశంలో ఉన్న మైనార్టీ ముస్లిం, క్రిస్టియన్, ఆదివాసి ఓట్లను తొలగించారని ఆరోపించారు. అందులో భాగంగానే దేశంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. భారత రాజ్యాంగం భారత పౌరుడై ఉండి 18 సంవత్సరాలు నిండిన అందరికీ ఓటు హక్కు కల్పించిందని, కానీ భవిష్యత్తులో ఎస్ఐఆర్ ద్వారా దేశంలో ఓటు హక్కు ఉన్న పౌరులు లేని పౌరులు అని విభజన వస్తుందన్నారు. ఇది దేశాన్ని నిట్ట నిలువునా చీల్చడమే అవుతుందనీ, ప్రజలను చీల్చే దేశద్రోహ చర్యలకు బిజెపి ప్రభుత్వం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పాల్పడుతున్నారన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను రద్దు చేయాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలనీ,13 కోట్ల మంది ఓటు హక్కును పునరుద్ధరించాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎంపీగా ప్రక్రియలో కేంద్రమంత్రిని కాకుండా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నే కొనసాగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. జంతర్ మంతర్ వద్ద ఆంక్షలను ఎత్తివేయాలనీ విద్యార్థులపై మోపిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్,భవాని, శ్రీకర్, దత్తు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల పనులు వేగవంతంగా చేపట్టాలి

### రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్





హైదరాబాద్, బతుకమ్మ: గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ సూచించారు. సోమవారం సాయంత్రం గోదావరి పుష్కరాల పనుల నిర్వహణపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి ఆమె సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్కరాల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులు చేపట్టేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాల వారిగా చేపట్టిన పనుల వివరాలు సమీక్షించారు. దేవాదాయ, నీటిపారుదల, ఆర్ అండ్ బి, పర్యాటక, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టవలసిన పనులపై కీలక సూచనలు చేశారు. పనులు ప్రారంభించేందు కు ఏవైనా అనుమతులు పొందాల్సివుంటే వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు.నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం, ఘాట్ల మరమ్మతులు, రోడ్ల నిర్మాణం, తాగునీటి వసతి, తదితర నిర్మాణాల పనులు గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. క్షేత్రసా యిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలోని కందకుర్తి, యంచ తదితర గోదావరి పరీవాహక పుణ్యక్షేత్రాల వద్ద పుష్కరాలు నిర్వహించే అన్ని ప్రాంతాల్లో పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. ప్రముఖులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న కందకుర్తి పుణ్యక్షేత్రం వద్ద పుష్కరాల పనులను క్షేత్రస్థా యిలో క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తు న్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సదుపాయా లు కల్పిస్తామని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ భుజంగరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వామివారి భక్తులకు అన్నదానం



ఇందల్వాయి , బతుకమ్మ :ఇందల్వాయి మండ లంలోని ఇందల్వా యి గ్రామంలో నెలకొల్పిన శ్రీ దుర్గా మాత స్వాములకు శ్రీ సాయిబాబా ఆలయ సన్నిధిలో అన్నదాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, సుమారు 120 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దిగ్విజయంగా పూర్తి చేశారు, కార్యక్రమా నికి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతోపాటు సర్పంచ్ లోకని గంగమణి గంగారం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నవీన్ గౌడ్, ఇందల్వాయి సింగిల్విండో చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారుతి నాయక్, తదితరులు నాయకత్వం వహించగా సోమవారం దుర్గామాత స్వామి వారి భక్తులకు అన్నదాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు, కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన దుర్గామాత భక్తులు గ్రామ కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ క్షతగాత్రుని మృతి

### బైక్ అదుపు తప్పి రోడ్డు ప్రమాదం

### తండ్రి, కొడుకులకు గాయాలు



భీమ్ గల్, బతుకమ్మ :తండ్రి, కొడుకులిద్దరు చికిత్స నిమిత్తం తమ బైక్ పై భీమ్ గల్ హాస్పిటల్ కు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తండ్రి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని పల్లికొండ శివారులో జరిగింది. మృతుని బావ పీర్యా ఫిర్యాదు మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చౌడ తండాకు చెందిన రమావత్ రవి (38)తన నాలుగేళ్ల కుమారుడు జస్వంత్ ను తీసుకొని శనివారం భీమ్ గల్ మండల కేంద్రానికి వచ్చారు. చికిత్స అనంతరం తిరిగి ఇంటికి వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న కొత్త జూపిటర్ 125 బైక్ పల్లికొండ శివారులో అదుపు రోడ్డుపై పడిపోయింది. బైక్ పై ఉన్న ఇద్దరు తండ్రి, కొడుకులు కింద పడగా తండ్రి రవికి తలకు, చేతికి గాయాలు అవ్వగ, కొడుకు జస్వంత్ కు ముఖానికి గాయాలు అయ్యాయి. సంఘటన స్థలంకు సమీపంలో ఉన్న వారు అంబులెన్సుకు సమాచారం ఇచ్చి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నిజామాబాద్ లోని ఓ ప్రవేట్ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ తండి రవి ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు మృతుని బావ పీర్యా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

## ఎల్ నినో నేపథ్యంలో

# రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

### రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

### అనుభవాలు పంచుకున్న ఆదర్శ రైతు






నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఎల్ నినో నేపథ్యంలో రైతులకు వాస్తవ పరిస్థితులపై అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రబీ పంటల ప్రణాళిక, పంటల మార్పిడి , అనువైన పంటల ఎంపిక, సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులను సమన్వయపర్చి క్షేత్రస్థాయిలో రైతులు పంటల వైవిధ్యీకరణ అవలంభించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు వీలుగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఇతర వ్యవసాయ, ఉద్యానవన, వాతావరణ, విద్యుత్, భూగర్భజలాలు తదితర శాఖల అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగిలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ పంట దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేశామని అన్నారు. వ్యవసాయ ఉద్యానవన, విద్యుత్, నీటి పారుదల తదితర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నవీన్ అనే ఆదర్శ రైతు తన అనుభవాలను పంచుకున్నారు. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఖరీఫ్ సీజన్ లో తాను వరికి బదులుగా కంది, పెసర, మినుము వంటి పప్పుదినుసు పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు ఆర్జించడం జరిగిందన్నారు. కాగా, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికల ప్రకారం ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ నాటికి గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని, 2027 వరకు ఇలాంటి పరిస్థితులు కొనసాగవచ్చని అంచనాలు ఉన్నట్లు తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు నెలలుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, జిల్లా యంత్రాంగం ద్వారా రైతులను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులపై రైతులను ముందుగానే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 15 లక్షల ఎకరాల మేర వరి సాగు విస్తీర్ణం తగ్గిందని పేర్కొన్నారు. సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు రబీలో పప్పుదినుసులు, నూనెగింజలు, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# దేశాయి బీడీ కంపెనీ మీద చర్యలు తీసుకోవాలి...

### – తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ డిమాండ్..





రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : బీడీ కార్మికుల వద్ద నుండి వెయ్యి బీడీలకు అక్రమంగా రూ. 11 తీసుకుంటున్న దేశాయ్ బీడీ కంపెనీ పై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు నన్నేసాబ్ డిమాండ్ చేశారు. సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలో దేశాయి బీడీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీడీ కార్మికురాలు నెలకు పదివేల బీడీలు చేయకపోతే నెల మొత్తం కాడాలు రాస్తామని బెదిరింపులకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెయ్యి బీడీలకు రూ. 11 తీసుకోవడం వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. దేశాయి బీడీ యాజమాన్యం పద్ధతి మార్చుకోకపోతే బీడీ కార్మికులతో కలిసి కంపెనీ ముందు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని నన్నేసాబ్ హెచ్చరించారు. సమావేశంలో బీడీ కార్మికులు ఉన్నారు.

## సెపక్ తక్రా రాష్ట్రస్థాయి టోర్నీలో

# జిల్లా మహిళల జట్టుకు రెండవ స్థానం

### మూడవ స్థానంతో సరిపెట్టుకున్న పురుషుల జట్టు





నిజామాబాద్, బతుకమ్మ:ఖమ్మం జిల్లా వైరా లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా 12 వ సీనియర్ మహిళలు ,పురుషుల టోర్నమెంటులో నిజామాబాద్ జిల్లా మహిళల జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఇదే టోర్నిలో పురుషుల జట్టు మూడవ స్థానం కైవసం చేసుకుంది. అక్టోబర్10 నుండి 12 తేదీ వరకు జరిగిన టోర్నమెంట్లో మహిళల విభాగంలో కరీంనగర్, రంగారెడ్డి, ఖమ్మం, మహబూబ్నగర్ జట్లతో వరుస విజయాలు సాధించే సెమీఫైనల్ చేరుకుంది. సెమీ ఫైనల్ లో వరంగల్ చేరుకుంది. ఫైనల్లో రంగారెడ్డి తో జరిగిన మ్యాచ్ లో నిజామాబాద్ జట్టు చివరి వరకు పోరాడి రెండు పాయింట్లతో ఓడిపోయి రెండవ స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో రిక్కిరెడ్డి లక్కిరెడ్డి అద్భుత ప్రదర్శించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. పురుషుల విభాగంలో కరీంనగర్ మెదక్ పై విజయం సాధించి సెమీఫైనల్ చేరుకుంది సెమీఫైనల్ లో రంగారెడ్డి తో ఓడిపోయి మూడవ స్థానం లో నిలిచింది. పురుషుల విభాగంలో పవన్ కళ్యాణ్, సాత్విక్, రుత్విక్ అనిష్ ఆటలో రాణించి మూడో స్థానం కైవసం చేసుకున్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో సెపక్ తక్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిక్క శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళి, మధు, ఎస్ ఐ రామారావు, లిటిల్ పవర్ స్కూల్ కోఆర్డినేటర్ డాక్టర్ భూమేశ్వరరావు, సెపక్ తక్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్నాథ్ స్వామి, అంతర్జాతీయ క్రీడాకారులు శశిధర్ రెడ్డి, నాగార్జున, రామకృష్ణారెడ్డి, సదానందం, కుమార్,భాస్కర్, జూనియర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారానే సమస్య పరిష్కారం...

### ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్..



ఇందల్వాయి,బతుకమ్మ: ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఆరు దరఖాస్తులు వచ్చినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. వీటిలో ఒకటి పోలీస్‌శాఖకు, మరొకటి ఆర్‌అండ్‌బీ శాఖకు, రెండు రెవెన్యూ శాఖకు, మరో రెండు ఆరోగ్యశాఖకు సంబంధించినవిగా గుర్తించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా దుర్గామాత

# నవరాత్రి ఉత్సవాలు..

### – విగ్రహదాత పట్టేపు రాములు..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో దుర్గామాత కమిటీ నిర్వాహకులు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. విగ్రహ దాత గ్రామానికి చెందిన పట్టెపు రాములు అమ్మవారి విగ్రహాన్ని కొనుగోలు చేసి కమిటీ నిర్వాహకులకు అందజేశారు. తొమ్మిది రోజుల పాటు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతాయి. అమ్మవారికి అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పి స్తారు. ప్రతిరోజు ఒక్కొక్క అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమించనున్నారు. అదేవిధంగా మండపం వద్ద ప్రతిరోజు భజనలు, కీర్తనలు నిర్వహించనున్నట్లు కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దుర్గామాత మాలధారణ స్వాములు, గ్రామ పెద్దలు, కమిటీ నిర్వాహకులు, సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అరవై కోట్ల అభివృద్ధి పనులపై

# అర్బన్ ఎమ్మెల్యే సమీక్షా



నిజామాబాద్, బతుకమ్మ :అర్బన్ నియోజకవర్గంలో కొనసాగుతున్న యూజీడీ, టీయూఎఫ్ఐడీసీ 60 కోట్ల పనుల పురోగతిపై పబ్లిక్ హెల్త్ అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన పాల్ సూర్యనారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు . సోమవారం క్యాంప్ కార్యాలయంలో ప్రధానంగా యు జి డి పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీనిపై అధికారులకు తగు సూచనలు అందజేయడం జరిగింది. ఇచ్చిన సమయంలో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. డివిజన్ కు కోటి రూపాయల పన్నుల్లోనూ వేగం పెంచాలని ఆదేశించారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ డీ ఈ యోగేష్, ఏఈ శివకృష్ణ, యూ జీ డీ వర్క్స్ మేనేజర్ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.